మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
బుధవారం | 05 | ఆగస్టు | 2026 | పేజీలు : 10

## ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ సమ్మిట్‌లో

# విశాఖ అభివృద్ధి విజన్‌ను ఆవిష్కరించిన ఎంపీ..జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** రష్యా రాజధాని మాస్కోలో నిర్వహించిన 5వ ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ సమ్మిట్లో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్ విశాఖ నగర అభివృద్ధి విజన్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పట్టణాభివృద్ధి కార్యక్రమాలను అంతర్జాతీయ ప్రతినిధులకు వివరించినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ మరియు మాస్కో ప్రభుత్వాల మధ్య మెమోరాండం ఆఫ్ కోఆపరేషన్ కుదిరిందని, అనంతరం మాస్కో డిప్యూటీ మేయర్ మరియు రవాణా, రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి శాఖాధిపతి మక్సిమ్ లిక్సుటోవ్తో సమావేశమై పరస్పరం అభినందనలు తెలియజేసినట్లు కమిషనర్



2వ పేజీలో

పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వంలో విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్కో ప్రభుత్వంతో కుదిరిన ఈ సహకార ఒప్పందం ద్వారా ప్రపంచస్థాయి సాంకేతికతలు, వినూత్న రవాణా విధానాలు, ఉత్తమ పట్టణాభివృద్ధి నమూనాలను విశాఖకు తీసుకురావడానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, సమ్మిట్ సందర్భంగా అంతర్జాతీయ ప్రతినిధులకు జీవీఎంసీ అమలు చేస్తున్న ప్రాజెక్ట్ సారథి -- ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ రవాణా వ్యవస్థ, సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌ల అభివృద్ధి,



2వ పేజీలో

## 'మనం' వార్తతో కదిలిన యంత్రాంగం

# తాళ్లగూడెం గ్రామానికి కలెక్టర్

**- వినతిపత్రం అందజేసిన ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు**
**- ముంపు గ్రామానికి త్వరిత పునర్వాసం కల్పించాలని విజ్ఞప్తి**
**- స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపిన బంగారు వెంకటేశ్వర్లు**

**పోలవరం జిల్లా (చింతూరు , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** 'మనం'లో ప్రచురితమైన తాళ్లగూడెం గ్రామ సమస్యల వార్తకు జిల్లా యంత్రాంగం స్పందించింది. ముంపు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తాళ్లగూడెం గ్రామాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌కు పోలవరం ముంపు సమస్యలు, పునరావాసం, ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. కలెక్టర్‌తో మాట్లాడుతూ, 2008లో భూములకు పరిహారం ఇచ్చినా ఇప్పటి వరకు ఇళ్లు, భూములకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ



2వ పేజీలో

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- పీజీఆర్ఎస్ లో అధికారులను ఆదేశించిన ఇన్‌చార్జి కలెక్టర్ జి. విద్యాధరి**

**విశాఖపట్టణం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** జిల్లా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులను ప్రాధాన్యతతో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ జి. విద్యాధరి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 354 వినతులు స్వీకరించినట్లు తెలిపారు. అందిన వినతుల్లో జీవీఎంసీకి సంబంధించి 109, రెవెన్యూ శాఖకు 56, పోలీస్ శాఖకు 31, ఇతర శాఖలకు 158 వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి

## దళితుల సమస్యల పరిష్కారానికి

# క్షేత్రస్థాయిలో చర్యలు

**ఎండాడ, చినగదిలిలో పర్యటించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం**





**విశాఖపట్టణం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఆధ్వర్యంలో దళితుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చినగదిలి తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. భూ సమస్యలకు సంబంధించిన పలు ఫిర్యాదులను



2వ పేజీలో

# క్షేత్రస్థాయిలో చర్యలు



**ఒకటి తరువాయి** పరిశీలించిన ఆయన, సంబంధిత ఫిర్యాదుదారులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఎండాడ, చినగదిలిలోని సమస్యాత్మక భూములను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దళితులకు న్యాయం జరిగేలా ఎస్సీ కమిషన్ ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రీవెన్స్ లో అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. దళితుల భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, హక్కుల ఉల్లంఘనలు తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిశీలిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఎస్సీ కమిషన్ సభ్యుడి పర్యటన కార్యక్రమాలు 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జిల్లాలో కొనసాగనున్నాయి. బుధవారం సీతమ్మధార, గురువారం పెందుర్తి తహశీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. 7వ తేదీన ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరిస్తారు. దళిత వర్గాలకు చెందిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రావాడ సీతారాం కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఒకటి తరువాయి** తమ సమస్యలను తెలియజేస్తున్నందున ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. పరిష్కారంలో జాప్యం లేకుండా, పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు మరింత చొరవ చూపాలని ఇన్‌చార్జి కలెక్టర్ జి. విద్యాధరి పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గీతం ఆసుపత్రిలో ఎముకల పటుత్వ పరీక్షలు



**భీమునిపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** జాతీయ ఎముకల మరియు కీళ్ళ ఆరోగ్య పరిరక్షణ దినం సందర్భంగా గీతం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఆర్థోపెడిక్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఎముకల పటుత్వ పరీక్షలను నిర్వహించారు. ఆర్థోపెడిక్ విభాగం అధిపతి డాక్టర్ పి.వి.శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులు ఎముకలను ధృడంగా ఉంచుకోవడం, ఎముకలు బలహీన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియ జేశారు. ఆరోగ్యకరమైన ఎముకలు, ఆరోగ్యకరమైన కీళ్ళు, ఆరోగ్యకమైన భారతదేశం అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం పెద జాలరిపేటలోని గీతం పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షతో పాటు ఉచితంగా న్యూరోపతీ నిర్ధారణ, వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. డాక్టర్ పి.వి.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యకమైన ఎముకలు మరియు కీళ్ళను కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యత, అలాగే అవసరమైన జీవనశైలి మార్పుల ఆవశ్యకత గురించి రోగులకు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిమ్సర్ డాక్టర్లు, జిమ్సర్ వైద్య విద్యార్థు లు,తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లగూడెం గ్రామానికి కలెక్టర్

**ఒకటి తరువాయి** అందలేదని, తాళ్లగూడెం గ్రామానికి తక్షణమే పునరావాసం కల్పించాలని కోరారు. అలాగే గ్రామాన్ని చింతూరు లేదా ఎటపాక మండల పరిధిలో పునరావాసం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్, రెండో జాబితాలో తొలి ప్రాధాన్యంతో తాళ్లగూడెం గ్రామానికి పునరావాసం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బంగారు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "తాళ్లగూడెం గ్రామ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన 'మనం' వార్తా కథనానికి స్పందించి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, అధికారులకు గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జెట్టి వెంకటేశ్వర్లు, బంగారు రాంబాబు, బొగ్గ నాగిరెడ్డి, బొగ్గ కిష్టయ్య, జెట్టి నాంచారమ్మ, బొగ్గ బాయమ్మ, బుగ్గ అప్పారావు, బంగారు దేసయ్య, సోడే మధుసూదన్ రావు, సోడే రామయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విశాఖ అభివృద్ధి విజన్‌ను ఆవిష్కరించిన ఎంపీ..జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**ఒకటి తరువాయి** ప్రధాన రహదారుల విస్తరణ, డిజిటల్ పౌర సేవలు, సాంకేతిక ఆధారిత తాగునీటి సరఫరా పర్యవేక్షణ, జనన--మరణ ధ్రువీకరణ పత్రాల డిజిటల్ సేవలు, స్మార్ట్ వెండింగ్ జోన్లు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ తదితర కార్యక్రమాల గురించి వివరించినట్లు తెలిపారు. మాస్కో ప్రభుత్వంతో కుదిరిన ఈ సహకార ఒప్పందం ద్వారా స్మార్ట్ మొబిలిటీ, ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ ఎలక్ట్రిక్ రవాణా, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, డిజిటల్ పరివర్తన రంగాల్లో ప్రపంచస్థాయి అనుభవాలు, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకునే అవకాశం లభిస్తుందని కమిషనర్ తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా విశాఖలో ఆధునిక పట్టణ రవాణా పరిష్కారాల అమలుకు మరింత ఊతం లభిస్తుందని, అలాగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ను ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికాభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాస్కో డిప్యూటీ మేయర్ మక్సిమ్ లిక్సుటోవ్ మాట్లాడుతూ, భారతదేశంతో, ముఖ్యంగా విశాఖపట్నంతో ఏర్పడిన ఈ భాగస్వామ్యం ద్వారా విజ్ఞాన మార్పిడి, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పారిశ్రామిక సహకారం తదితర రంగాల్లో దీర్ఘకాలిక సహకారం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

## ఘనంగా ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ

### "కర్తవ్యమే దైవం - నిజాయితీయే ఆభరణం"




**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** 39 సంవత్సరాల పాటు ఎక్సైజ్ శాఖలో సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారి మహబూబ్ షరీఫ్ ను తోటి సిబ్బంది ఘనంగా సన్మానించారు. సీతానగరం, పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం ప్రాంతానికి చెందిన ఎక్సైజ్ శాఖ అధికారి మహబూబ్ షరీఫ్ దీర్ఘకాల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రజాసేవలో ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సమర్థతకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. మహబూబ్ షరీఫ్ ఎక్సైజ్ శాఖలో అనేక సంవత్సరాల పాటు సేవలందిస్తూ శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. తన సేవా కాలంలో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకు న్నారు. అరాక్ బాట్లింగ్ యూనిట్‌లో తన సేవలను ప్రారంభించిన ఆయన, అనంతరం వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ఎస్.ఈ.బి., డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వంటి విభాగాల్లో కీలక పాత్ర పోషించారు. చట్ట అమలు, అక్రమ మద్యం నియంత్రణలో ఆయన చేసిన కృషి విశేషమైనది. అతని పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ డి. శ్రీరామ చంద్రమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐ హెచ్ ఫరూకి,అధికారులు, సహచరులు, స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఆయన సేవలు అందించాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనాథుడు (విజయనగరం), అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరంగధార (విజయనగరం), అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంతోష్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. పద్మావతి, సీతానగరం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు.

# కూటమి ప్రభుత్వం వల్ల కష్టపడి చదివి పరీక్షలు రాసిన డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు మాపోరాటం ఆగదు..
- కూటమి ప్రభుత్వం ప్రభుత్వ భూములను ప్రవేటు వ్యక్తులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంది..
- ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని సంకల్పించిన నాయకుడు ఒక్క జగన్ మాత్రమే..
- రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టిన ఘనత వై.యస్ జగన్ దే..
- వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు



**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** "డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని. ,కారకుడైన విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని.. నిరుద్యోగ భృతి 3000 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ".. విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో మంగళవారం నాడు కైలాసపురం,పి –కన్వెన్షన్ హాల్లో (డి ఎల్ బి కల్యాణ మండపం) ఎ పి జెన్ జెడ్ వార్ టౌన్ హాల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ,ఈ సమాజంలో విద్య ద్వారా మాత్రమే మనిషికి గుర్తింపు వస్తుందని గ్రహించి ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని సంకల్పించిన నాయకులు నాడు వై.యస్ రాజశేఖరరెడ్డి, నేడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. 2019లో వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్య వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చి పేద విద్యార్థులు ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని అమ్మఒడి అనే పథకాన్ని రూపొందించారన్నారు . ఆంధ్రప్రదేశ్‌లో నిరుపేదలకు కూడా నాణ్యమైన వైద్యం అందాలనే లక్ష్యంతో దివంగత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆరోగ్యశ్రీ వంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని,అదే సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్తూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని అన్నారు.దీని వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడమే కాకుండా, రాష్ట్రంలోని విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించే అవకాశాలు కూడా గణనీయంగా పెరిగాయన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరిగాయనే విమర్శలు వచ్చాయన్నారు.అయితే వై.యస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు కలిసి చేసిన పోరాటం వల్ల ఆ ప్రయత్నాలు నిలిచిపోయాయని అన్నారు. రాత్రనక పగలనక కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలని సంకల్పంతో మూడు లక్షలుకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ పరీక్షలు రాస్తే ఫలితాలు వచ్చిన తర్వాత జిఓ లు మార్చి, ఫలితాలు చార్ట్ మార్చి కొత్తగా స్పోర్ట్స్ కోట తీసుకువచ్చి కుటమి ప్రభుత్వము డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుందని మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవుడు భూమిని వదలడం లేదని,మట్టిని వదలటం లేదని,నీరును వదలటం లేదని,ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ము కుంటున్నారని అన్నారు. దగాపడ్డ ప్రతి డీఎస్సీ అభ్యర్థులు తరుపున, ఫీజు ప్రియంబర్స్మెంటు రాలేని విద్యార్థులు తరఫున మా నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని,మరి ముఖ్యంగా డీఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యతవహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు మా పోరాటము ఆగదని అన్నారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగులు,విద్యార్థులు,మేధావులు మరియు మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,నియోజకవర్గ పరిశీలకులు సతీష్ వర్మ,బాణాల శ్రీనివాసరావు,ప్రచార విభాగం జోన్-1 ప్రెసిడెంట్ రవిరాజు,మాజీ కార్పొరేటర్లు అల్లు శంకరరావు,కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,సేనాపతి అప్పారావు,పామోటి బాబ్జి,దల్లి రామక్రిష్ణరెడ్డి,వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవింద్,గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,బల్ల శ్రీనివాసరావు,గుడ్ల అశోక్ రెడ్డి,బొడ్డేటి కిరణ్, జక్కపూడి సత్యనారాయణ, కె.సుకుమార్,డోప్ప శ్రీను, ఐ.రవికుమార్, వేణు,మెట్ట దమయంతి,కడితి చిరంజీవి, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర,జోనల్,జిల్లా,నియోజకవర్గ నాయకులు దేముడుబాబు మాస్టర్,కిరణ్ రాజు,తాడి జగన్నాధరెడ్డి,దుప్పలపూడి శ్రీనివాసరావు,యం.సునీల్,బోగవల్లి గోవింద్, రేవతిరావు, తిరుమలరావు,పద్మశేఖర్,పైడి శ్రీను,నమ్మి నాగేశ్వరవు, రాయుడు శ్రీను,తుళ్ళి చంద్రశేఖర్,కర్రి రామారెడ్డి,నీలి రవి,విక్టర్ పాల్, మువ్వలసంతోష్,కె.చిన్న,గుజ్జు ధీరజ్ రెడ్డి, శ్రవణ్ కుమార్, రాధ,పి.ఈశ్వరి,శ్రీదేవి,సబ్బవరపు శ్రీను, కోడూరు సత్యనారాయణ ,సత్యనారాయణరెడ్డి, సాయి, శ్రీనివాసరెడ్డి, వై.సింద్దార్థ,మెరువ గణేష్,వార్డు పరిశీలకులు షేక్ బాబ్జి, రాఘవులు, బద్రి,సారిపిల్లి సంతోష్,సీపాన రాము,బోణి అప్పారావు, నియోజకవర్గ అనుబంధ సంఘాలఅధ్యక్షులు హరికృష్ణ,నితీష్, హరిపట్నాయక్, తాటిపూడి రత్నం, సొండిసురేష్, బిలాల్, లక్ష్మణరావు,కోట్యాడ సూర్య,అనిల్వర్మ,సచివాలయం అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరిగా నూకాలమ్మ అమ్మవారి అలంకరణ



**పాయకరావుపేట , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** ఆషాఢ మాసం సందర్భంగా పాయకరావుపేట గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారిని మంగళవారం అలంకరించారు. ఆలయ నిర్వాహకులు నారపరెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో నూకాలమ్మ అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. ఈ సందర్భంగా నారపరెడ్డి పద్మావతి మాట్లాడుతూ... అమ్మవారిని మూడు రోజులు పాటు శాకాంబరి అలంకరణతో ఆలయంలో ఉంచడం జరుగుతుందని భక్తులందరూ అమ్మవారిని దర్శించుకోవాలని పద్మావతి కోరారు.

## బి.సింగవరం లో పశు వైద్య శిబిరం

**అనకాపల్లి / చీడికాడ , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** చీడికాడ మండలం బి. సింగవరం గ్రామానికి చెందిన రాపేటి తరుణ్ మరియు శరగడం శివ వారి 16,000/- రూపాయలు ఆర్థిక సహకారంతో పశు కేంద్రీకృత విధానంలో గ్రామంలో చేసిన సర్వే లో గుర్తించిన పశువులను ఎద కు తీసుకు వచ్చే క్రమంలో మరియు పాడి రైతులు అందరు ఏడాది కో దూడ పొందాలనే ఉద్దేశం తో ఈ శిబిరాన్ని నిర్వహించడ మైనది ఈ శిబిరానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కె. వి. ఎల్.ఎన్ స్వామి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు ఎల్ నినో ప్రబావం మరియు పశు గ్రాసం పెంపకం ప్రాము ఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం మాడుగుల ఏరియా



పశు వైద్య శాలను సందర్శించారు.ఈ పశు వైద్య శిబిరంలో 68 ఆవులకు, 7 గేదెలకు గర్భ చికిత్స చెయ్యడం జరిగినది. 111 ఆవులు మరియు పెయ్యలకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేయడం జరిగినది. 73 పెద్ద పశువులకు, 43 పెయ్యలకు నట్లల నివారణ మందు పంపిణీ చెయ్యడం జరిగింది.200 మేకలకు, 30 గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమం చెయ్యడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు, డా.వి.చిట్టినాయుడు పశు వైద్యులు డా.మణి లక్ష్మణ్, డా.రాఘవమ్మ, డా.శివ కుమార్పి.సంతోష్, వెటర్నరీ అసిస్టెంట్, సిహెచ్. రమేష్ ఆఫీస్ సబార్డినేట్ ఎం.శ్రీనివాసు ఏ హెచ్ ఏ, జిరమేష్ ఏ హెచ్ ఏ, ఎస్. గంగు నాయుడు ఏ హెచ్ ఏ,సిహెచ్ గోవింద్ ఏ హెచ్ ఏ కృష్ణారావు ఏ హెచ్ ఏ వి.నరసింహ నాయుడు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బందికి శిక్షణ




**ఆనందపురం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** వాసవ్య మహిళా మండలి అమలు చేస్తున్న "సాంత్వన" మానసిక ఆరోగ్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆనందపురం మండలంలోని సొంత్యం గ్రామంలో మంగళవారం మానసిక ఆరోగ్య అవగాహనపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూపీహెచ్‌సీ సొంత్యం వైద్యాధికారి డా. పి. పద్మావతి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యం ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైన అంశమని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమాన ప్రాధాన్యంతో సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తే తీవ్రమైన పరిణామాలను నివారించవచ్చని పేర్కొన్నారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ డా. ఎం. అబ్రహం మాట్లాడుతూ, వివిధ రకాల మానసిక అనారోగ్యాలు, వాటి లక్షణాలు, ప్రారంభ సంకేతాలు, చికిత్సా విధానాలు, సమాజంలో నెలకొన్న అపోహల గురించి సవివరంగా వివరించారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని వివక్షకు గురిచేయకుండా కుటుంబ సభ్యులు, సమాజం వారికి అండగా నిలవాలని సూచించారు. వాసవ్య మహిళా మండలి అనేక సంవత్సరాలుగా సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. సాంత్వన ప్రాజెక్టు ద్వారా ఆనంద పురం మండలంలో మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అవగాహన, కౌన్సెలింగ్, ఇంటి సందర్శనలు, ప్రభుత్వ ఆసుపత్రులకు అనుసంధానం, చికిత్స పొందేందుకు అవసరమైన సహాయ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ హేమ మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆర్‌ఎంపీలు, ఆరోగ్య విద్యావేత్తలు వంటి కమ్యూనిటీ ఆరోగ్య కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి సరైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలకు అనుసంధానం చేయడం, కుటుంబ సభ్యుల్లో అవగాహన కల్పించడం వంటి బాధ్యతల ను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 60 మంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆర్‌ఎంపీలు, ఆరోగ్య విద్యావేత్తలు మరియు ఇతర కమ్యూనిటీ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని మానసిక ఆరోగ్య అంశాలపై అవగాహన పెంపొందించుకున్నారు. కార్యక్రమాన్ని ఎం. నాగరాజు మరియు కృష్ణ, సాంత్వన ప్రాజెక్టు సూపర్వైజర్లు సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సాంత్వన ప్రాజెక్టు సిబ్బంది రమణి మరియు హెల్త్ విజిటర్ కళ్యాణమ్మ విశేషంగా సహకరించారు.

## ఎల్‌నినో ప్రభావం పై సందేశాలు సూచనలు పై కసరత్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది



**అనకాపల్లి జిల్లా గొలుగొండ , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం లో మంచినీటిని మత్స్య రంగంపై ప్రభావం రాబోయే రోజుల్లో పడుతుందని 2026. 27 గాను మత్స్యకారులు ఎల్‌నినో ప్రభావం పై సందేశాలు సూచనలు పై కసరత్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నర్సీపట్నం మత్స్యశాఖ అభివృద్ధి అధికారి టి .నాగమణి, సాలిక మల్లవరం పంచాయతీ, వెంకటాపురం గ్రామంలో మత్స్య కార్డను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ. ఈ సంవత్సరం వర్షాధారం లేకపోవడం వల్ల నీరుని వృధా చేయకుండా వాడుకొని అలాగే చేపల పెంపకాల ద్వారా ప్రజల జీవనాన్ని సాగించుకోవాలని ఆమె తెలిపారు. అంతేకాకుండా వేటకు వెళ్లే మత్స్యకారులు మెంబర్ షిప్ నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సాలిక మల్లవరం గ్రామ టిడిపి ప్రెసిడెంట్ పెదిరెడ్ల మల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పొగచెర్లపాలెం, సాలికమల్లవరం, వెంకటాపురం, గ్రామాల్లో ఉన్న మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో ప్రభుత్వం ఇచ్చే పథకాలు పొందడంతో పాటు ప్రభుత్వం చెబుతున్న పనులు కూడా ఆచరించాలని ఆయన. ఈ సందర్భంగా మత్స్య కార్డను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ ఇంద్ర శ్రీను మండల ఎస్టీ సెల్ కార్యదర్శి తరంబోయిన రాజు బాబు, బి. ఎఫ్ .ఎ., టి ఎస్ సంజీవిని ఎన్ పి ఎఫ్ బి ఏ సి హెచ్ మంజుల తో పాటు మత్స్యకారులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో టిడిపి నాయకులు "ఇంటింటా తెలుగుదేశం పార్టీ" కార్యక్రమం



**పాయకరావుపేట , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన "ఇంటింటా తెలుగుదేశం పార్టీ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ ఆదేశాల మేరకు పాయకరావుపేట పట్టణంలో 70,71, 72 బూత్ లలో పార్టీ టౌన్ ప్రెసిడెంట్ యాళ్ళ వరహాల బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి పాల్గొని కరపత్రాలు అందజేస్తూ ఈ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన పథకాలను వివరిస్తూ రానున్న కాలంలో చేసే కార్యక్రమాలు గూర్చి తెలియజేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జూరెడ్డి ప్రసాద్, యాళ్ళ సన్యాసిరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు, బూత్ ఇంచార్జిలు బోడపాటి శ్రీను, కడియం శివ పాల్గొన్నారు.

## రేగు మహేశ్వరరావు ఫిర్యాదు - జనసేన వార్తాకథనంతో స్పందించిన జిల్లా కలెక్టర్

### మెంటాడ వీధి స్మశానవాటికలో మరమ్మత్తు పనులు ప్రారంభం



**సాలూరు , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** సాలూరు పట్టణంలోని మెంటాడ వీధి స్మశానవాటిక దుస్థితిపై జనసేన నాయకుడు రేగు మహేశ్వరరావు చేసిన ఫిర్యాదు, జనసేన వార్తాపత్రికలో ప్రచురితమైన కథనం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు చేపట్టారు. స్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిశీలించిన అధికారులు, మరమ్మత్తు పనులను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన పనులను జనసేన నాయకుడు రేగు మహేశ్వరరావు, సంబంధిత డిప్యూటీ ఇంజనీర్ ప్రసాద్తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రేగు మహేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వార్తా కథనాల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు వెంటనే స్పందించడం సంతోషకరమన్నారు. అలాగే కొత్తమ్మతల్లి ఆలయం నుంచి స్మశానవాటిక వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం, అంత్యక్రియలకు వచ్చే ప్రజలకు స్నానానికి అవసరమైన నీటి వసతి కల్పించడం వంటి మౌలిక సదుపాయాలను కూడా త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. స్మశానవాటికను అన్ని వసతులతో అభివృద్ధి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ తక్షణ స్పందనకు, పనులు ప్రారంభించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన అభివృద్ధి పనులను కూడా త్వరగా పూర్తి చేసి స్మశానవాటికను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## నేడు మహిళా పాలిటెక్నిక్ కళాశాల లో స్పాట్ అడ్మిషన్లు

**భీమునిపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** భీమిలి మహిళా పాలిటెక్నిక్ కళాశాల లో సిసిపి మరియు సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో మిగులు సీట్లకు 5 వ తేదీ బుధవారం ఉదయం 9.30 గంటల నుండి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సీ హెచ్ మురళీ కృష్ణ తెలిపారు. స్పాట్ అడ్మిషన్లు ద్వారా సీటు పొందే అభ్యర్థులు ఎలాంటి ఫీజు రాయితీ మరియు స్కాలర్షిప్ సౌకర్యం ఉండదు. ఆసక్తి గల విద్యార్థులు పదవ తరగతి మార్క్ లు లిస్ట్, ఆధార్ కార్డు ఒరిజినల్స్ మరియు 3 సెట్ల జెరాక్స్ కాపీలు, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు ఫీజు రూ. 5,800/- తో భీమిలి ప్రభుత్వ మహిళా కళాశాల కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## సౌత్ సబ్ డివిజన్ పరిధిలో 6 మంది దొంగల అరెస్టు

### 4 కేసుల్లో ఇంటాక్ట్ ఆస్తి రికవరీ - ముద్దాయిల రిమాండ్



**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** ఉన్నత అధికారుల పర్యవేక్షణలో సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ బ్రాంచ్ సీఐ జి డి బాబు నాలుగు కేసులకు సంబంధించి 6 మంది ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. దువ్వాడ, గాజువాక, స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది టీం వర్క్‌తో దొంగిలించిన ఆస్తులను ఇంటాక్ట్‌గా రికవరీ చేశారు.

**కేసుల వివరాలు:**

1. Cr. No. 288/26 – గాజువాక PS – బైక్ దొంగతనం కేసు ఈ కేసులో ఆసనాల ఏలియా, ఆసనాల జీవన్ అనే ఇద్దరిని అరెస్టు చేశారు. 2. Cr. No. 289/26 – గాజువాక PS – డిక్కీ దొంగతనం కేసు మామిడి ఎల్లాజీ, గొర్లి వెంకట సత్యనారాయణ అనే ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

3. Cr. No. 183/26 – బైక్ దొంగతనం పాత కేసు చాలా రోజుల నుండి పరారీలో ఉన్న బండి సతీష్ ను అరెస్టు చేశారు.

4. Cr. No. 67/25 – స్టీల్ ప్లాంట్ PS – ఐరన్ స్క్రాప్ దొంగతనం కేసు దాదాపు సంవత్సరం నుండి తప్పించుకుని తిరుగుతున్న గరికిముక్కల తంబి ఏ భాషా ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. మొత్తం 6 మంది ముద్దాయిలను అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నేరాల నియంత్రణకు ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# నగరంలో 288 స్క్రాప్ షాపులపై పోలీసుల దాడులు

## 62 కేజీల దొంగ కేబుల్ సహా లక్షల విలువైన వస్తువులు సీజ్



**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** నగరంలో అక్రమ స్క్రాప్ వ్యాపారం, దొంగిలించబడిన వస్తువుల అమ్మకాలను అరికట్టేందుకు పోలీసులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు నగర వ్యాప్తంగా 65 పోలీసు టీమ్‌లు, 200 మంది సిబ్బంది 288 స్క్రాప్ షాపులపై ఆకస్మిక దాడులు చేశారు.

**సీసీటీవీ నుండి రిజిస్ట్రేషన్ వరకు తనిఖీ**

తనిఖీల్లో భాగంగా ప్రతి షాపులో సీసీటీవీ కెమెరాలు, వాటి స్టోరేజ్, పనితీరు, ట్రేడ్ లైసెన్స్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్, కొనుగోలు–అమ్మకాల రిజిస్టర్లు, డిజిటల్ పేమెంట్ సదుపాయం, అగ్నిమాపక యంత్రాలను పరిశీలించారు. బాల కార్మికులు పని చేస్తున్నారా, వాహనాల స్క్రాపింగ్‌కు RVSF అనుమతి ఉందా, నకిలీ నంబర్ ప్లేట్లు, అనధికార పార్కింగ్ ఉన్నాయా అని కూడా తనిఖీ చేశారు.



**లక్షల విలువైన వస్తువులు స్వాధీనం**

ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ చేసిన వస్తువులను పోలీసులు సీజ్ చేశారు. వాటిలో భూగర్భ విద్యుత్ కేబుల్ 62 కేజీలు, అల్యూమినియం హై–వోల్టేజ్ వైర్లు 68 కేజీలు, రాగి కేబుళ్లు 30 కేజీలు, 100 నీటి పంపులు, 14 ఎలక్ట్రికల్ వైర్ కాయిల్స్ ఉన్నాయి. సీజ్ చేసిన వస్తువులను సంబంధిత క్రైమ్ స్టేషన్లకు అప్పగించి కేసులు నమోదు చేశారు. స్క్రాప్ షాపుల్లో ఏవైనా అక్రమ కార్యకలాపాలు, ప్రమాదకర కార్యకలాపాలు, నిర్లక్ష్యం కనిపిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ గారు హెచ్చరించారు. ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

**బ్రీఫ్ న్యూస్ – 4 పేరాలు**

విశాఖపట్నం: నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో సోమవారం నగరంలోని 288 స్క్రాప్ షాపులపై పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. 65 టీమ్‌లతో 200 మంది సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. తనిఖీల్లో CCTV, ట్రేడ్ లైసెన్స్, రిజిస్టర్లు, అగ్నిమాపక యంత్రాలు, బాల కార్మికుల వివరాలు, వాహన స్క్రాపింగ్ నిబంధనలను పరిశీలించారు. దొంగిలించబడిన వస్తువులు ఉన్నాయా అని కూడా వెతికారు. ఈ దాడుల్లో 62 కేజీల భూగర్భ కేబుల్, 68 కేజీల అల్యూమినియం వైర్లు, 30 కేజీల రాగి కేబుళ్లు, 100 నీటి ట్యాప్‌లు, 14 వైర్ కాయిల్స్‌ను సీజ్ చేశారు. వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించి కేసులు పెట్టారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన స్క్రాప్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం ఉంటాయని స్పష్టం చేశారు. ఇంకా ఏదైనా ప్రెస్ నోట్ ఉంటే పంపండి, వెంటనే ఆర్టికల్‌గా మారుస్తాను.





# ఉత్సాహంగా ఇంటింటికి టిడిపి కార్యక్రమం



**భీమునిపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** మండలంలోని కృష్ణంరాజు పేట గ్రామంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు భీమిలి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చిక్కాల విజయ్ బాబు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా భీమిలి మండలం కృష్ణంరాజుపేట గ్రామంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయబాబు స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించిన ఆయన వారి నుంచి వచ్చిన వినతలను స్వీకరించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో స్థానిక భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, మజ్జివలస పిఏసిఎస్ చైర్మన్ గుడ్డాల ఎల్లయ్య, భీమిలి టిడిపి క్లస్టర్ కో ఇన్చార్జ్ గాడు తాతినాయుడు, సింగనభంద గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుపాకుల పైడిరాజు, టిడిపి సీనియర్ నాయకులు గాడు వెంకటరావు, గాడు అప్పలనాయుడు, సురాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటలకై రైతులకు శిక్షణ



**భీమునిపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** మండలం లోని మజ్జిపేట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వర్షాభావ పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక మరియు విత్తనాల ఎంపిక పై రైతులకు రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు ( ఏ డి ఏ) బి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ నేలను, నేలలో తేమను కాపాడేందుకు 365 రోజులు గ్రీన్ కవర్ అనగా సంవత్సర ఆద్యంతం ఏదో ఒక పంట వేయాలని, అవసరానికి మించి నత్రజని ఎరువులు వేయకుండా, సమతుల్య ఎరువుల వినియోగం పాటించాలనీ, వరికి బదులుగా రాగి, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలనీ మరియు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులు ఉపయోగించాలనీ తెలియచేశారు. అంతేకాకుండా ఆగస్టు నెల ఆఖరిలోపు తక్కువ నీటి వినియోగంతో సాగు చేయుటకు విత్తనాలు ప్రత్యేక రాయితీలో రైతులకు పంపిణీ చేయబడతాయని, కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించిన నమోదు చేసుకోవాలని తెలియచేసారు. అనంతరం భీమిలి మండల వ్యవసాయ అధికారి శివ కోమలి పంటల బీమా పథకం- ఖరీఫ్ 2026 ( ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన యొక్క ముఖ్య ఉద్దేశం తుఫానులు కరువు అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వలన పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం, వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించటం ,ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులు అందరూ ఈ బీమా పథకంలో చేరడానికి అర్హులని తెలియజేశారు. బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులు సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తా రని ఒకవేళ ఏదైనా కారణాల వలన బీమా వద్దనుకుంటే ప్రీమియం తగ్గింపు నిలిపివే యమనే అభ్యర్థనను రాతపూర్వ కంగా నిర్దేశిత గడువులోగా బ్యాంకు లో సమర్పించాలని తెలియ జేశారు. బ్యాంకులో రుణం తీసుకొనని రైతులు సమీపం లోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా సచివాల యంలోని డిజిటల్ అసిస్టెంట్ /కోపరేటివ్ సొసైటీ /పోస్ట్ ఆఫీస్ ద్వారా వారి యొక్క ఆధార్, భూమి / కౌలు కార్డు, పంట వేసిన ధ్రువపత్రాన్ని , మరియు వారి యొక్క బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణ రసీదు పొందవలెనని తెలిపిరి. విశాఖ జిల్లాకు సంబంధించి వరి పంటకు ఒక ఎకరాకు రైతు చెల్లించవలసిన ప్రీమియం 420 రూపాయలు అని, ప్రీమియం చెల్లింపుకు ఆఖరి తేదీ ఆగస్టు 15 కనుక వరి పంట వేసే ప్రతి రైతు ఈ అవకాశం వినియోగించుకోవా లని తెలిపిరి. శిక్షణ అనంతరం శిక్షణ పొందిన రైతులకు రైతులకు ఏ డి ఏ గారి చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేయడం జరిగింది .ఈ శిక్షణ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రమీల, గ్రామ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎమ్ఎఫ్‌బివై పంటల బీమాని సద్వినియోగపరచుకోండి : జిల్లా వ్యవసాయ అధికారిని ఆశాదేవి



**అనకాపల్లి / చీడికాడ , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం ఆశా దేవి పాల్గొన్నారు.రైతులందరూ తప్పనిసరిగా పి ఎమ్ ఎఫ్ బి వై పంటల బీమా పథకాన్ని సద్వినియోగపర్చు కోవాలని, ప్రతి రైతు తాను పండించే వరి విస్తీర్ణానికి పంట బీమా చేయించు కోవాలని సూచించడం జరిగింది.ఎల్ నీ నో కారణంగా రానున్న వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి పంట పండే అవకాశం లేనందున పంట బీమా చేయించుకోవడం వలన రైతుకు కొంత ఆసరాగా ఉంటుందని చెప్పడం జరిగింది.ఎకరాకు వరి పంటకు 84/- రూపాయలు ప్రీమియం చెల్లించి ఎన్రోల్ చేసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది .వరి పంట ఉడిచిన తర్వాత వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట పండక పోతే ఎకరాకు 42492/- బీమా మొత్తం వచ్చే అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది.ఇంతవరకు చిడికాడ మండలంలో 1800 మంది రైతులు ప్రీమియం చెల్లించడం జరిగిందని తెలిపారు.ఆగస్టు 15వ తేదీ వరకు ఈ పథకంలో చేరడానికి అవకాశం ఉందని రైతులు సద్వినియోగ పరచుకోవాలని చెప్పడం జరిగింది.సమీప కామన్ సర్వీస్ సెంటర్లు లో రైతు స్వతహాగా పి ఎం ఎస్ బి వై పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చున్నారు.

# గిరిజన నేతలపై పెట్టిన కేసులు రద్దు చేయాలి



**ముంచంగిపుట్టు , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** జీవో నంబర్-3 చట్టబద్ధత 1/70 చట్టం అమలు కోసం ముంచింగిపుట్టు లో 3న జరిగిన ర్యాలీ లో పాల్గొన్న గిరిజన ప్రజా సంఘల నాయకులపై పెట్టిన కేసులుప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాలీ లో పాల్గొన్న మాట్లాడిన నేతలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం దారుణమని, వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధంగా గిరిజనులకు కల్పించిన హక్కులు పరిరక్షించాల్సిన ప్రభుత్వాలే కాలరాస్తుంటే గిరిజనలు ఏకమై ప్రభుత్వాన్ని నిలదీయాలని పేర్కొన్నారు. చట్టాన్ని అమలుచేయని అధికారులపై చర్యలు తీసుకోకుండా, చట్టాన్ని అమలు చేయాలని కోరిన వారిపై కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. చట్టాలను ఉ ల్లంఘించిన వారిపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేసన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలు రద్దు చేయాలని జిఓ నెంబర్ 3ను చట్టభద్దత చేయాలని 1/70 చట్టని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో గిరిజనులతో తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన ప్రజా సంఘాల నాయకులు కె నర్సయ్య, వి కొండయ్య, రమేష్, కె త్రినాద్, పి భీమరాజు,బి రామారావు, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు బి బాబురావు,సింహాచలం, నర్సింగ్ పాడల్ చిన్నిబాబు పాల్గొన్నారు.

# ఆదర్శనీయం మండలి వెంకట కృష్ణారావు ఆశయాలు : జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్



**అనకాపల్లి , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** మండలి వెంకట కృష్ణారావు జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో పిజిఆర్ సమావేశం మందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో మండలి వెంకట కృష్ణారావు కీలక పాత్ర పోషించారని, తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణకు ఆయన చేసిన సేవలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు. 1977 దివిసీమ ఉ ప్పెన సమయంలో బాధితులకు ఆయ న అందించిన పునరావాస సేవలు, చూపిన మానవతా దృక్పథం ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యాయని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధి .గా, మంత్రిగా గ్రామీణా భివృద్ధికి, పేదల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన అందిం చిన స్ఫూర్తితో ప్రజాసేవలో నేటి తరం ముందంజలో ఉండాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో సమగ్ర తనిఖీ

## పాఠశాల నిర్వహణ మెరుగుదలకు సూచనలు



**అనకాపల్లి / చీడికాడ , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం. ఆశాదేవి , నాలెడ్జ్ పార్టనర్ ముద్రు ముత్యాల నాయుడు , యంగ్ ప్రొఫెషనల్ బృందంతో కలిసి చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి సమీపనగల.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ), చీడికాడలో సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు, హాస్టల్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమం, పరిశుభ్రత మరియు ప్రభుత్వ మార్గదర్శకాల అమలును పరిశీలించారు. తనిఖీలో పాఠశాల రికార్డులు, రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు క్రమబద్ధంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రశంసించారు. హాస్టల్ డార్మిటరీలు పరిశుభ్రంగా, విద్యార్థులకు అనుకూలంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పాఠశాలలో చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. క్యాంపస్‌లో 3,000కు పైగా మొక్కలు నాటడం, వాటిలో 99 శాతం మొక్కలు సజీవంగా ఉండటం పట్ల తనిఖీ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపింది. అలాగే ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ సమర్థవంతంగా అమలవుతున్నట్లు ప్రశంసించింది. నాలెడ్జ్ పార్టనర్ ముద్రు ముత్యాల నాయుడు విద్యార్థులతో




ప్రత్యేకంగా మమేకమై నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, లక్ష్య సాధన, క్రమశిక్షణ మరియు విద్య యొక్క ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.పాఠశాల మరింత ఉన్నత ప్రమాణాలను సాధించేందుకు విద్యార్థుల్లో సాధారణ విజ్ఞానం, సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించడం, ఆహార నాణ్యతను మరింత మెరుగుపరచడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం, కొన్ని చిన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడం, పరిశుభ్రతను మరింత బలోపేతం చేయడం వంటి సూచనలు చేశారు. మొత్తం మీద కేజీబీవీ చీడికాడ రికార్డుల నిర్వహణ, హాస్టల్ నిర్వహణ, పచ్చదనం, పరిశుభ్రత మరియు వ్యర్థాల నిర్వహణలో సంతృప్తికరంగా పనిచేస్తోందని తనిఖీ బృందం అభిప్రాయపడింది. విద్యార్థులకు మరింత మెరుగైన విద్య, ఆరోగ్యకరమైన మరియు సురక్షిత వాతావరణాన్ని అందించేందుకు నిరంతర అభివృద్ధి చర్యలు కొనసాగించాలని సూచించింది.

# వీధి కుక్కల జోరు..ప్రజల బేజారు

**అనకాపల్లి /చీడికాడ , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** వీధి కుక్కల జోరుతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో గత వారం రోజులుగా వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్న పిల్లలను కరచి గాయపరుస్తున్నాయి. వీధి కుక్కల గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్న పిల్లలను వృద్ధులను కోళ్లను మేకలను కరిచి గాయపరిచి ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వీధి కుక్కలను నివారించాలని గ్రామస్తులు పంచాయతీ సిబ్బందికి చెప్పినప్పటికీ వారు స్పందించకపోవడంతో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోళ్లు మేకలను చంపితిని వేయడమే కాకుండా పశువులను దయ్యలను కరిచి గాయపరుస్తున్నాయి. ఇదే కాకుండా చిన్న పిల్లలను వృద్ధులపై దాడి చేస్తున్నడంతో వారు కుక్క కాటుకు గురవుతున్నారు. ప్రతిరోజు గ్రామం నుండి ఇద్దరు ముగ్గురు కుక్క కాటు బాధితులు ఆస్పత్రులకు చేరాల్సిన దుస్థితి ఈ పంచాయతీలో నెలకొం



ది. అధికారుల తక్షణమే స్పందించి వీధి కుక్కలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిత్రం ఏమిటంటే సచివాల యాన్ని పరిధిలో గల వీధిలోనే కుక్కలు దాడి చేస్తూ చిన్నపిల్లలను వృద్ధులను మహిళలను గాయపరుస్తు న్నాయి. వీటిని నివారించేందుకు పంచాయతీ సిబ్బంది వెనుకడుగు వేయడంతో వీధి కుక్కలు రోజురోజుకు పెరిగిపోయి గ్రామస్తులుగా తీవ్రం నష్టం కలిగిస్తు న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలను నివారించి గ్రామస్తులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన ఫుడ్ కమిషన్ మెంబర్



**అనకాపల్లి , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లాలో చోడవరం శాసనసభ నియోజకవర్గంలో చోడవరం మండలంలో వెంకన్నపాలెం, గోవాడ, చోడవరం లలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను,ఫుడ్ కమిషన్ మెంబర్ లక్ష్మీ రెడ్డి మంగళవారం తనిఖీలు చేశారు.అంగన్వాడి సెంటర్లో పిల్లల హాజరు పట్టికను తనిఖీ చేసి, పిల్లలకు అందుతున్న ఆహార పదార్థాల రుచిని స్వయంగా తిని రుచి చూసి అక్కడి సిబ్బందికి తగు సూచనలు చేశారు.చోడవరం మండలంలో వెంకన్నపాలెం, గోవాడ, చోడవరం లలో ఉన్న పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని స్వయంగా భుజించి రుచిని తెలుసుకున్నారు.ఈ పర్యటన కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై, డీఎస్ఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# 22 మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత




**విశాఖపట్నం, సీతంపేట , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** దక్షిణ నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మంగళవారం సీతంపేటలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 22 మంది పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CM Relief Fund) నుంచి మంజూరైన సుమారు రూ.7 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కావడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో భోగాపురం ఎయిర్‌పోర్టు గానీ, పోలవరం ప్రాజెక్టు గానీ పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ముందుకు సాగుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా, సమయానికి అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కూటమి పార్టీల ప్రతినిధులు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆరిలోవ హెల్త్ సిటీ ఆసుపత్రులపై జీవీఎంసీ ఆకస్మిక తనిఖీలు

**అక్రమ బోర్‌వెల్ వినియోగంపై**

**నోటీసులు - 7 రోజుల్లో బల్క్ కనెక్షన్ తీసుకోవాలని ఆదేశం**




**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంతంలోని ఆసుపత్రులు అనుమతి లేకుండా భూగర్భ జలాలను వినియోగించడంపై జీవీఎంసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జీవీఎంసీ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ పల్లంరాజు మంగళవారం ఆసుపత్రుల్లో తనిఖీలు చేశారు. తనిఖీల్లో పలు ఆసుపత్రులు జీవీఎంసీ బల్క్ వాటర్ కనెక్షన్ తీసుకున్నప్పటికీ వాటిని ఉపయోగించకుండా, బోర్‌వెల్‌ల ద్వారా అధికంగా భూగర్భ జలాలను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. మరికొన్ని ఆసుపత్రులు బల్క్ కనెక్షన్ కూడా లేకుండానే పూర్తిగా బోర్‌వెల్ నీటిపై ఆధారపడుతున్నట్లు తేలింది. ఇలా అక్రమంగా భూగర్భ జలాలను వాడటం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తాగునీటి సరఫరాపై ప్రతికూల ప్రభావం పడుతోందని అధికారులు పేర్కొన్నారు. 7 రోజుల్లో కనెక్షన్ తీసుకోవాలని నోటీసులు ఈ నేపథ్యంలో సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. ఏడు రోజుల్లోగా జీవీఎంసీ బల్క్ వాటర్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, అనుమతి లేకుండా బోర్‌వెల్ నీటిని వాడరాదని స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన తాగునీరు అందించడమే జీవీఎంసీ లక్ష్యమని పల్లంరాజు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులు, వాణిజ్య, ఇతర సంస్థలపై తనిఖీలు కొనసాగుతాయని, నోటీసుల తర్వాత కూడా పాటించని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, వార్డు అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.




# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం : జగదీశ్వరరావు

**ఆనందపురం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** శిశువుల సంపూర్ణ ఆరోగ్యం, మానసిక వికాసం, శారీరక ఎదుగుదలకు తల్లిపాలు అత్యంత కీలకమని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు పేర్కొన్నారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శిశువు జన్మించిన వెంటనే ముర్రిపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. ముర్రిపాలలో ఉండే పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంపొందించే మూలకాలు శిశువును అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని చెప్పారు. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువులలో పోషకాహార లోపం తగ్గడమే కాకుండా శిశు మరణాల నివారణకు కూడా ఎంతో దోహదపడుతుందని వివరించారు. గర్భిణీ స్త్రీలకు గర్భధారణ ప్రారంభ దశ నుంచే తల్లిపాలపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. ప్రతి





నెల నిర్వహించే గర్భిణీల ప్రత్యేక ఆరోగ్య పరీక్షల కార్యక్రమాల్లో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని ఆదేశించారు. గర్భధారణ మూడో నెల నుంచే సరైన అవగాహన కల్పించడం ద్వారా తల్లిపాల కార్యక్రమం మరింత ఫలవంతంగా అమలవుతుందని చెప్పారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఇళ్ల సందర్శనల సందర్భంగా జ్వరాల సర్వే నిర్వహించి బాధితులను గుర్తించాలని, అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించాలని తెలిపారు. అవసరమైతే తదుపరి పరీక్షలు, చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు . అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలను సందర్శించిన ఆయన వ్యాధుల పర్యవేక్షణ, నమూనాల సేకరణ, పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ లూసీ కార్డీలియా, జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ బి. ఉమావతి, సహాయ మలేరియా అధికారి బి. నాగభూషణరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ షబీనా భాను, డాక్టర్ షహనాజ్ సాధియా, జిల్లా ఆశా సమన్వయకర్త మణికుమారి, సామాజిక ఆరోగ్య అధికారి శ్రీనివాసరావు, ఆరోగ్య పర్యవేక్షకులు పార్వతమ్మ, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు అమలు చేయాలి..ఆనందపురంలో నిరసన

**ఆనందపురం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** గ్రామపంచాయతీలు, స్వచ్ఛభారత్ విభాగాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, నీటి సరఫరా సిబ్బంది, విద్యుత్ కార్మికులు, క్లాప్ మిత్రలకు కార్మిక చట్టాలు పూర్తిస్థాయిలో అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆనందపురం మండల కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో బి. సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు పడాల రమణ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక గ్రామపంచాయతీల్లో నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నుంచి ప్రజారోగ్య పరిరక్షణ వరకు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబించడం బాధాకరమన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడుతున్న కార్మికుల సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చినప్పుడు వాటి వెనుక ఉన్న శ్రమజీవుల కృషిని గుర్తించకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస భద్రతా సౌకర్యాలు కూడా కల్పించకపోవడం అన్యాయమన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి వీర్రాజు మాట్లాడుతూ, కొన్ని గ్రామపంచాయతీల్లో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, విద్యుత్, నీటి సరఫరా కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, అవి కూడా నెలల తరబడి చెల్లించడం లేదని ఆరోపించారు. వేతనాల గురించి ప్రశ్నిస్తే బిల్లులు రాలేదంటూ కాంట్రాక్టర్లు తప్పించుకుంటున్నారని, ఇది కార్మికుల శ్రమదోపిడీకి నిదర్శనమన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల పెంపు కోసం



ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, భవిష్యనిధి, ఉద్యోగుల బీమా వంటి సంక్షేమ సదుపాయాలు అందించాలని కోరారు. గ్రామపంచాయతీల్లో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు తగిన వేతనాలు చెల్లించడం, గుర్తింపు కార్డులు అందించడం, పనిముట్లు, రక్షణ పరికరాలు, మాస్కులు, దుస్తులు, శుభ్రత సామగ్రి అందజేయడం వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డంపింగ్ యార్డులు లేని గ్రామపంచాయతీల్లో కొత్త సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లూరి కృష్ణ, సీహెచ్ శంకర్, సత్యనారాయణ, స్వామినాయుడు, కనకరాజు, అప్పలరాజు, సూరిబాబు, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ తిప్పలతో నిత్య రణరంగం

- గవర జగ్గయ్యపాలెం సింగిల్ వే బ్రిడ్జితో వాహనదారుల అవస్థలు
- త్వరలోనే డబుల్ వే వంతెన నిర్మించాలి
- జనసేన పార్టీ 88వ వార్డు అధ్యక్షుడు వబ్బిన శ్రీకాంత్



**విశాఖపట్నం (పెందుర్తి) , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ 88వ వార్డు పరిధిలోని పెందుర్తి నియోజకవర్గానికి చెందిన గవర జగ్గయ్యపాలెం గ్రామం వద్ద ప్రయాణం అంటేనే వాహనదారులు, స్థానికులు భయపడిపోతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ ఉన్న ఏకైక ఇరుకైన (సింగిల్ వే) వంతెన నిత్యం నరకానికి నమూనాగా మారుతోంది. రోజురోజుకూ జనాభా, వాహనాల రద్దీ పెరుగుతున్నప్పటికీ, వంతెన మాత్రం పాత కాలం నాటి పరిమాణంలోనే ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు అనుభవిస్తున్నారు. వంతెనపై ఒకేసారి రెండు వైపులా వాహనాలు వెళ్లే వీలు లేకపోవడంతో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఒక వైపు నుంచి బస్సు లేదా లారీ లాంటి పెద్ద వాహనం వస్తే, మరోవైపు వాహనాలు కిలోమీటర్ల మేర వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది.

ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో వచ్చే అంబులెన్సులు సైతం ఈ సింగిల్ వే బ్రిడ్జి వద్ద చిక్కుకుపోయి తీవ్ర విలవిలలాడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తీవ్ర సమస్యపై 88వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు వబ్బిన శ్రీకాంత్ స్పందించారు. గవర జగ్గయ్యపాలెం వద్ద సింగిల్ వే బ్రిడ్జి వల్ల నిత్యం వేలాది మంది ప్రయాణికులు, స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఎక్కువగా ఉందన్నారు. అధికారులు, పాలకులు వెంటనే స్పందించి ఈ ఇరుకైన వంతెన స్థానంలో డబుల్ వే వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ప్రభుత్వ అధికారులు వేగంగా స్పందించాలని శ్రీకాంత్ కోరారు. అదేవిధంగా ఈ యొక్క సమస్య స్థానిక శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు దృష్టిలో ఉంది అని, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చేసే విధంగా కృషి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు.

# ప్రజల ముఖంలో చిరునవ్వే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో కిల్లో సన్యాసమ్మ**



**ముంచంగిపుట్టు , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా,అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం లో, సుజనకోట పంచాయతీ, సుజనకోట గ్రామంలో, దోడిపుట్ పంచాయతీ, తలిబిరడా గ్రామాల్లో మంగళవారం నాడు నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్యపార్టీ నాయకులు పాల్గొన్నారు. రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా, ప్రతి ఇంటి గడపకూ వెళ్లారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారి బాగోగులు అడిగి తెలుసుకొని.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల లో అందించిన చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల పై ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రెండేళ్లలో అభివృద్ధి - సంక్షేమం పై కూటమి ప్రభుత్వం పైన ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని. కూటమి ప్రభుత్వం తన రెండేళ్ల ప్రయాణాన్ని ప్రజల ముందు ఉంచుతూ, రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని ఆమె తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం ద్వారా ప్రజలకు, నాయకుడికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, మరింత బలమైన బంధాన్ని ఏర్పరిచిందాని. కూటమి ప్రభుత్వం, రెండేళ్ల నమ్మకం -సంక్షేమం, అభివృద్ధి పై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు.

అలాగే స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను విని, పరిష్కరం అయ్యేలా అధికారుల వద్ద తీసుకెళ్లి పరిష్కారనికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్, మహిళా నాయకురాలు కిరసాని రత్న, మండల సంయుక్త కార్యదర్శి మండి ప్రభాకర్, మండల రైతు అధ్యక్షుడు కిముడు ఉర్ధాబ్,దోడిపుట్ పంచాయతీ అధ్యక్షుడు కిరసాని మోహన్, జల్ల సహాదేవ్, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, కిల్లో రాజ్ కుమార్, కిరసాని దేవరాజు, కిరసాని గోపాల్, కిరసాని సుందర్ సేన్,పాంగి సురేష్ కుమార్,ప్రేమ్ చందు,శివ, పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ

## జరపాలి : మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు డిమాండ్



**దేవరాపల్లి , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బూడి ముత్యాల నాయుడు డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. ఈరోజు 04-08-2026న మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం తారువ గ్రామంలోని మాజీ ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మాడుగుల నియోజకవర్గ స్థాయి టౌన్ హాల్ సమావేశం జరిగింది. దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బూడి ముత్యాల నాయుడు, ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్ ఈర్లే అనురాధ హాజరయ్యారు. సమావేశం లో బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన డీఎస్సీ నియామకాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. పారదర్శకత లేకుండా నియామకాలు చేపట్టారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలి. ఈ అవకతవకలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యక్షంగా బాధ్యత వహించాలి. వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలి. రాష్ట్రంలో చదువుకుని ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న అర్హత కలిగిన నిరుద్యోగులందరికీ 26 నెలల బకాయిలతో కూడిన నిరుద్యోగ భృతిని ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి. ఆగస్టు 6, 7, 8, 9 తేదీలలో మాడుగుల నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో డీఎస్సీలో అన్యాయానికి గురైన అభ్యర్థులు, ఉన్నత విద్య చదివి ఉద్యోగాలు లేని నిరుద్యోగులతో కలిసి రిలే నిరాహార దీక్షలు చేపడతామని ప్రకటించారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అన్యాయంపై ప్రజల తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి జడ్పీటీసీ కర్రి సత్యం, కె.కోటపాడు ఎంపీపీ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డి జగన్మోహన్, చోడవరం సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, చీడికాడ మండల అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు, దేవరాపల్లి, మాడుగుల మండలాల ఎంపీపీ ఉపాధ్యక్షులు పంచాడ సింహాచలం నాయుడు, కొత్తపల్లి శ్రీనివాసరావు, కె.కోటపాడు, దేవరాపల్లి, చీడికాడ మండలాల యువజన విభాగ అధ్యక్షులు గొర్రెపోటు వెంకటరావు, కర్రి సూరినాయుడు, గొల్లవిల్లి స్వామినాయుడు తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటోలో మర్చిపోయిన బ్యాగు - గంటల్లోనే తిరిగి అప్పగించిన టూటౌన్ పోలీసులు

## 3 గ్రాముల బంగారం, సర్టిఫికెట్లు సురక్షితంగా

**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** ప్రయాణికురాలు ఆటోలో మర్చిపోయిన బ్యాగును టూటౌన్ క్రైం పోలీసులు అత్యంత వేగంగా గుర్తించి బాధితురాలికి అందజేశారు. వివరాల్లోకి వెళితే, శ్రీకాకుళం జిల్లాకు చెందిన మేఘన హైదరాబాదులోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం చదువుతోంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఆమె, శ్రీకాకుళం వెళ్లేందుకు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళ్లేందుకు ఆటో ఎక్కింది. తొందరలో ఆమె వెంట తెచ్చుకున్న బ్యాగును ఆటోలోనే మర్చిపోయింది. ఆ బ్యాగులో సుమారు 3 గ్రాముల బంగారు చెవి దిద్దులు, ముఖ్యమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉన్నాయి. బ్యాగు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన మేఘన వెంటనే టూటౌన్ క్రైం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గంటల్లోనే ఆటో గుర్తింపు ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎస్సై చిరంజీవరావు, హెడ్ కానిస్టేబుల్ MD. హాఫీజుల్లా రంగంలోకి దిగారు. రైల్వే స్టేషన్ మరియు ఆర్టీసీ కాంప్లెక్స్ మార్గంలోని జజ కెమెరాలను పరిశీలించి, ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను సంప్రదించి, అతని వద్ద ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బ్యాగును పూర్తిగా పరిశీలించి, అందులోని బంగారం, సర్టిఫికెట్లతో సహా మేఘనకు అప్పగించారు. తన విలువైన వస్తువులు, సర్టిఫికెట్లు తిరిగి రావడంతో మేఘన ఆనందం వ్యక్తం చేస్తూ, తక్షణమే స్పందించిన ఎస్సై చిరంజీవరావు, HC హాఫీజుల్లా కృషిని అభినందించి కృతజ్ఞతలు తెలిపింది.

### బ్రీఫ్ న్యూస్ - 4 పేరాలు

విశాఖపట్నం: ఆటోలో మర్చిపోయిన బ్యాగును టూటౌన్ క్రైం పోలీసులు గంటల



వ్యవధిలోనే గుర్తించి బాధితురాలికి అందజేశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వీదీదూ విద్యార్థిని మేఘన మంగళవారం రైల్వే స్టేషన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వెళ్లేందుకు ఆటో ఎక్కింది. ఆ సమయంలో ఆమె బ్యాగును ఆటోలో మర్చిపోయింది. బ్యాగులో 3 గ్రాముల బంగారు చెవి దిద్దులు, సర్టిఫికెట్లు ఉన్నాయి. విషయం తెలుసుకున్న ఎస్సై . చిరంజీవరావు, HC MD. హాఫీజుల్లా CC కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్ వద్ద నుండి బ్యాగును స్వాధీనం చేసుకుని బాధితురాలికి అప్పగించారు. తన వస్తువులు తిరిగి రావడంతో మేఘన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

# పీడీఎస్ బియ్యం రవాణా, నిల్వ మరియు విక్రయాలపై ప్రత్యేక నిఘా




**విశాఖపట్నం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** ప్రకాశ్ నగర్, సెవెన్ టెంపుల్స్ జంక్షన్ వద్ద మల్కాపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. పి. శ్రీను సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించగా, ఏపీ 35వై 5394 నంబర్ గల మహీంద్రా బొలెరో వాహనం పోలీసులను గమనించి తప్పించుకునేందుకు ప్రయత్నిం చింది. వెంటనే వాహనాన్ని అడ్డుకొని తనిఖీ చేయగా, అందులో 30 సంచుల్లో మొత్తం 1,200 కిలోల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంలో ఉన్న పూసర్ల అచ్చిబాబు (51), దుర్గానగర్, మల్కాపురం ను అదుపులోకి తీసుకుని విచారించగా, తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి చోడవరం ప్రాంతానికి విక్రయించేం దుకు తరలిస్తున్నట్లు వెల్లడించాడు .పోలీసులు సుమారు రూ.18,000 విలువైన 1,200 కిలోల పీడీఎస్ బియ్యాన్ని, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై మల్కాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.124/2026, సెక్షన్ 318(4) బి ఎం ఎస్ మరియు సెక్షన్ 7(1) ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆరుతడి పంటల సాగుతో భలే లాభాలు !



**ఆనందపురం , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** మారుతున్న వాతావరణ పరిస్థితులు, తక్కువ వర్షపాతం అవకాశాలు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఆనందపురం మండలం జగన్నాథపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన వ్యవసాయ సాంకేతిక అవగాహన కార్యక్రమంలో అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భీమిలి విభాగ వ్యవసాయ సహాయ సంచాలకులు బి. విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం అవసరమన్నారు. ముఖ్యంగా మినుములు, పెసలు, రాగులు వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక ఫలితాలు ఇచ్చే పంటలను ప్రోత్సహించడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారిని సి.హెచ్. సంధ్యారత్నప్రభ మాట్లాడుతూ, పంటల బీమా నమోదు ప్రక్రియకు ఆగస్టు 15 చివరి తేదీ అని రైతులకు గుర్తు చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, అనిశ్చిత వాతావరణ పరిస్థితులు, ఇతర అనుకోని కారణాలతో పంటలకు నష్టం సంభవించి నప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో పంటల బీమా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి రైతు గడువులోపు బీమా నమోదు చేసుకుని ప్రభుత్వ కల్పిస్తున్న రక్షణను పొందాలని కోరారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పంటల ప్రణాళిక, నేల స్వభావానికి అనుగుణమైన సాగు విధానాలు, నీటి సంరక్షణ చర్యలు వంటి అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు అధికారులను పలు సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతుల ఆదాయాభివృద్ధి, పంటల భద్రత, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించడం కార్యక్రమ ప్రధాన ఉ ద్దేశ్యమని అధికారులు తెలిపారు.

# మన్యం యువత క్రీడల్లో రాణించాలి..అమరావతి ఛాంపియన్ క్రీడా ఎంపికల్లో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పిలుపు

**పోలవరం జిల్లా ( చింతూరు , ఆగస్టు. 04 ( మనం న్యూస్ ) :** మన్యం ప్రాంతంలో సహజసిద్ధంగా ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంపచోదవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయ ప్రతినిధి కె. సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన “అమరావతి ఛాంపియన్” క్రీడాకారుల ఎంపిక పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కావని, ఆరోగ్యవంతమైన జీవనశైలికి, మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు పునాది అని పేర్కొన్నారు. మన్యం యువతలో సహజసిద్ధమైన ప్రతిభ, శారీరక సామర్థ్యం ఉందని, విలువిద్య, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటి అనేక క్రీడల్లో ఇప్పటికే ఈ ప్రాంత యువకులు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. మరింత మంది యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. పోటీల్లో గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించాలని, ఓడిన వారు నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో సాధన చేస్తే వచ్చే అవకాశాల్లో విజయం సాధించవచ్చన్నారు. క్రీడల్లో కుల, మత, ప్రాంత భేదాలు ఉండవని, ఐకమత్యం, క్రీడాస్ఫూర్తే ముఖ్యమని చెప్పారు. 17 నుంచి 23 సంవత్సరాల వయస్సు గల క్రీడాకారులకు 12 విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని, ముందుగా నియోజకవర్గ స్థాయిలో, ఆపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. మన్యం ప్రాంతం నుంచి మరెందరో క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, “ఇక్కడ గెలిచే ప్రతి క్రీడాకారుడు మన నియోజకవర్గానికే గర్వకారణం” అని పేర్కొన్నారు. క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహిస్తూ ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఆర్డీఓ స్వాతి, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఐటిడిఏ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు